క్లుప్తంగా

పోస్టర్ల ఆవిష్కరణ

కోనేరుసెంటర్: వైఎస్సార్ సీపీ ఐటీ విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 18న విజయవాడలో నిర్వహించనున్న జగనన్న ప్రగతి రథం కార్యక్రమ పోస్టర్లను మంగళవారం బందరు ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య (నాని) ఆవిష్కరించారు. ఐటీ విభాగం రాష్ట్ర కో–ఆర్డినేటర్ వేములకొండ తిరుపతిరావు, జిల్లా ఐటీ విభాగం అధ్యక్షుడు దోవారి పూర్ణసాగర్, ఐటీ విభాగం సభ్యులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి సాయం

పెడన: కవిపురం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం పరిధి కొంగంచర్ల గ్రామానికి చెందిన పుట్టి కనకం ఇటీవల మృతిచెందారు. ఆ కుటుంబానికి మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10 వేలను పీఏసీఎస్ చైర్మన్ తిక్కిశెట్టి వెంకట సీతారామప్రసాద్ బాబు, సభ్యులు మంగళవారం అందజేశారు.

కరాటేలో విద్యార్థుల ప్రతిభ

పెడన: 22వ జాతీయ ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో తమ విద్యార్థులు ప్రతిభ చూపారని పట్టణానికి చెందిన విశ్వభారతి హైస్కూల్ ప్రిన్సిపాల్ అనుముకొండ గౌరీప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడ గుంటుపల్లిలో అండర్–13, అండర్–12 పోటీలు ఇటీవల జరిగాయి. తమ విద్యార్థులు మొహమ్మద్ ఇబ్రహీం (9వ తరగతి) ప్రథమ బహుమతి, మొహమ్మద్ యాసిన్ (6వ తరగతి) ప్రథమ బహుమతులు సాధించారని చెప్పారు. పాఠశాలలో జరిగిన బాలల దినోత్సవంలో విద్యార్థులను పలువురు అభినందించారు.

స్వామివారికి వెండి పళ్లెం సమర్పణ



మోపిదేవి: స్థానిక వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి పెడన గ్రామస్తులు దొడ్డిపట్ల జోగేశ్వర నాగ వెంకట మహేష్ కుటుంబ సభ్యులు వెండి పళ్లెంను మంగళవారం సమర్పించారు. ఉదయం ఆలయంలో స్వామివారిని దర్శించుకున్న అనంతరం ఆలయ ఏసీ ఎస్ఎస్ చక్రధరరావుకు వెండి పళ్లెం అందించారు. 503 గ్రాముల వెండితో తయారు చేసిన సుమారు రూ. 37,150 విలువ గల ఈ వెండి పళ్లెం అందజేశారు. ఆలయ అధికారి బర్మా ప్రసాద్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

సాయం అందజేత

పెడన: పట్టణంలోని బ్రహ్మపురానికి చెందిన బల్ల తారక్ కుమార్తె జాహ్నవి (4) గత రెండేళ్లుగా కిడ్నీ ఇన్ఫెక్షన్‌తో బాధపడుతోంది. విషయం తెలుసుకున్న దేవాంగ యూత్ సేవా సమితి సభ్యులు మంగళవారం రూ.14 వేలను జాహ్నవి తల్లితండ్రులకు అందజేశారు. చిన్నారికి పెద్ద వయసు వచ్చే వరకు మందులు వాడవల్సిందేనని వైద్యులు సూచించడంతో నెలవారీ మందుల కోసం ఆర్థిక సాయం అందించామని యూత్ సేవా సమితి సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో దేవాంగ యూత్ సేవా సమితి సభ్యులు ఊటుకూరి సుధీర్, పుచ్చల సుబ్రహ్మణ్యం, పింజల రవీంద్ర, కారుపర్తి రామకృష్ణ, వుక్కెం వరప్రసాద్, యర్ర మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు క్రైస్తవ సేవకుల అవగాహన సదస్సు

మచిలీపట్నం టౌన్: వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ మైనారిటీ సెల్ ఆధ్వర్యంలో క్రైస్తవ సేవకుల అవగాహన సదస్సు బుధవారం మచిలీపట్నంలో నిర్వహిస్తామని సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎం. భాస్కర్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గాడెల్లి కల్యాణ మండపంలో ఉదయం 10 గంటలకు సదస్సు ప్రారంభమవుతుందన్నారు. రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్షియల్ కార్పొరేషన్ చైర్మన్ జాన్‌వెస్లీ, రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్షియల్ కార్పొరేషన్ ఎండీ అమర్లపూడి శేఖర్, వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ మైనారిటీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మేడిది జాన్సన్, వైఎస్సార్ సీపీ యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జి పేర్ని కిట్టు, రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్షియల్ కార్పొరేషన్ డైరెక్టర్ జక్కుల ఆనంద్‌బాబు (జాని) పాల్గొంటారని చెప్పారు.

నాలుగో విడత ఉచిత కంటి ఆపరేషన్లు

చల్లపల్లి: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో కంటి పరీక్షలు చేయించుకున్న వృద్ధులలో 13 మంది కంటి ఆపరేషన్లకు ప్రత్యేక బస్సులో ఆస్పత్రికి వెళ్లారు. ఇటీవల చల్లపల్లి, మోపిదేవి మండలాల్లో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల్లో కంటి శుక్లాల సమస్యతో బాధపడుతున్న వృద్ధులలో 99 మంది ఉచిత కంటి ఆపరేషన్లకు ఎంపిక చేశారు. మంగళవారం నాలుగో విడతగా చల్లపల్లి, మోపిదేవి మండలాల నుంచి 13 మంది వృద్ధులను పెదకాకాని శంకర కంటి ఆస్పత్రికి ప్రత్యేక బస్సులో తరలించారు.

మల్లవోలులో చర్చి ప్రారంభం

గూడూరు: మల్లవోలు ఎస్సీ కాలనీలో నూతనంగా నిర్మించిన చర్చిని మంత్రి జోగి రమేష్ తనయుడు జోగి రాజీవ్ మంగళవారం ప్రారంభించారు. వైఎస్సార్ సీపీ గూడూరు మండల అధ్యక్షుడు పర్ణం మహాలక్ష్మయ్య నాయుడు, సర్పంచి బొర్రా సాంబశివయ్య, ఎంపీటీసీ సభ్యుడు పిట్ల రామిరెడ్డి పాల్గొన్నారు.

విద్యతోనే ఉన్నత స్థానాలు

- క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని వక్తల సూచన
- ఘనంగా బాలల దినోత్సవం
- ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణలు



అవనిగడ్డలో జాతీయజెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే సింహాద్రి



కమలాపురం అంగన్‌వాడీలో చిన్నారుల వేషధారణ



చిలకలపూడి వృద్ధాశ్రమంలో బాలల దినోత్సవం

పెడన: విద్యతోనే ఉన్నత స్థానాలకు చేరుకోగలరని, విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని పలువురు వక్తలు అన్నారు. పెడన, మచిలీపట్నం, అవనిగడ్డ నియోజకవర్గాల్లో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి, బాలల దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. నెహ్రూ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చిన్నారుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. పెడన పట్టణంలోని బంగ్లా స్కూల్‌లో 65 సంవత్సరాల కిందట ఒకటి నుంచి ఐదో తరగతి వరకు చదువుకున్న పూర్వ విద్యార్థులు బాలల దినోత్సవంలో పాల్గొని విద్యార్థులకు పలు విషయాలను వెల్లడించారు. మంచిగా చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. హెచ్ఎం జి. భాగ్యలక్ష్మి, పూర్వ విద్యార్థులు, విశ్రాంత విద్యా శాఖాధికారి మట్టా రాధాకృష్ణ, వైఎస్సార్ సీపీ నాయకుడు సాంబశివరావు, ఎస్ఎంసీ చైర్మన్ బాబు, ఎంఈఓ–2 హరనాథ్ తదితరులు పాల్గొన్నారు. చెన్నూరు, కమలాపురం అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులు చాచా నెహ్రూ, భగత్ సింగ్, ప్రకాశం పంతులు వేషధారణలతో ఆకట్టుకున్నారు.

- కృత్తివెన్ను: మండల వ్యాప్తంగా అన్ని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో బాలల దినోత్సవం జరిగింది. ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆటలు, పాటల పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. చిన్నారుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. చినగొల్లపాలెం రాళ్లరేవు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు క్రీడా సామగ్రి, క్రీడాదుస్తులను పంచాయతీ 3, 5 వార్డు సభ్యులు బొర్రా సురేంద్రబాబు, జొన్నాల రామకృష్ణ అందజేశారు. వారిని ఎంఈఓ ప్రసాద్, సర్పంచ్ సునీల్, హెచ్ఎం చంద్రమోహన్ అభినందించారు.

బంటుమిల్లిలో..

బంటుమిల్లి: అత్యున్నత ప్రమాణాలు పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించినప్పుడే ఐఎస్ఓ గుర్తింపు లభిస్తుందని డైరెక్టర్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ పరీక్షల విభాగం నిర్వాహకులు దేవానందరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక కొమ్మారెడ్డి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బాలల దినోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. హైదరాబాద్‌కు చెందిన హెచ్‌వైఎం ఇంటర్నేషనల్ సర్టిఫికెట్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారిచే మంజూరైన ఐఎస్ఓ 9001/2015, 4001/2015 సర్టిఫికెట్‌లను పాఠశాల డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్‌కు అందజేసి అభినందించారు. కృష్ణాజిల్లాలో హెచ్‌వైఎం సంస్థ నుంచి ఐఎస్ఓ సర్టిఫికెట్‌లు పొందిన ఏకైక సంస్థ కొమ్మారెడ్డి పాఠశాల అని అన్నారు. హెచ్‌వైఎం సంస్థ ఆడిటర్ ఆలపాటి శివయ్య మాట్లాడారు. ఈ సందర్భంగా గత ఏడాది పదో తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన వి. షణ్ముఖ వెంకట్, ఎస్వీ దినేష్ కార్తీక్‌లకు రూ. 10వేలు, రూ. 5 వేలు నగదు బహుమతులను అందజేశారు. 500 మార్కులకు పైగా సాధించిన విద్యార్థులకు రూ. 3 వేల నగదు బహుమతులు అందజేశారు.

- అవనిగడ్డ: అవనిగడ్డలోని పలు ప్రాంతాల్లో మంగళవారం జాతీయ బాలల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. స్థానిక గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ బాలల దినోత్సవ ఆవశ్యకతను వివరించారు. చిన్నారులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ తుంగల సుమతీదేవి, గ్రంథాలయ అధికారి జె. ప్రభుదాస్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జెడ్పీ హైస్కూల్‌తో పాటు మండలంలోని పలు పాఠశాలల్లో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక గాంధీక్షేత్రంలో మాజీ ఉప సభాపతి మండలి బుద్ధప్రసాద్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. విద్యార్థుల వేషధారణలు ఆకట్టుకున్నాయి.
- మచిలీపట్నంటౌన్: చిలకలపూడి అన్నపూర్ణ వృద్ధాశ్రమంలో నెల్లూరు రవీంద్ర భారతి హైస్కూల్ విద్యార్థులు మంగళవారం బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వృద్ధులకు దుప్పట్లు, రొట్టెలు, పండ్లు, బిస్కెట్లు అందజేశారు. స్కూల్ ప్రిన్సిపాల్ సీతామహాలక్ష్మి, ఉపాధ్యాయులు, వృద్ధాశ్రమం నిర్వాహకురాలు కరెడ్ల సుశీల పాల్గొన్నారు.
- గూడూరు: గూడూరులోని భవిత కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో మండల విద్యాశాఖ అధికారులు బీఎస్సీ శేఖర్‌సింగ్, చంద్రశేఖర్‌లు పాల్గొని చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలైన ప్రత్యేక అవసరాలు గల చిన్నారులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఐఈఆర్పీ రమాదేవి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.
- చల్లపల్లి: స్థానిక చల్లపల్లి నారాయణరావు నగర్ కాలనీలోని ఎంపీపీ స్కూల్‌లో బాలల దినోత్సవం ఘనంగా జరిగింది. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, హెచ్ఎం కైతేపల్లి దాస్ కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచిపెట్టారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మచిలీపట్నంలో..

మచిలీపట్నంటౌన్: భారత తొలి ప్రధాని దివంగత జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని మంగళవారం బాలల దినోత్సవాన్ని నగరంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక లేడీ యాంప్టిల్ ప్రభుత్వ ఎలిమెంటరీ పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు నెహ్రూ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థులు నెహ్రూ వేషధారణలతో అలరించారు. పలు విద్యా విషయక పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను ప్రధానోపాధ్యాయుడు పి. వెంకటరెడ్డి, ఉపాధ్యాయిని కడిమి నిర్మలా జ్ఞానమణి అందజేశారు. అజ్మీర్ బాబా దర్గా సేవా సమాజం ఆధ్వర్యంలో వర్రేగూడెంలో బాలల దినోత్సవం జరిగింది. నెహ్రూ చిత్ర పటానికి సమాజం నిర్వాహకుడు సయ్యద్‌పీర్ పూలమాల వేసి నివాళులర్పించారు. రాజుపేట మగ్గాల కాలనీకి చెందిన యానాది చిన్నారులకు నూతన వస్త్రాలను ఆయన పంపిణీ చేశారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు అబ్దుల్ మతీన్, కొడమంచిలి చంద్రశేఖర్, నల్లబ్రోలు కుమారి పాల్గొన్నారు.

పేదల బతుకులు బాగుపడేలా జగన్ పాలన

ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు



అవనిగడ్డలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు



చోడవరంలో కరపత్రం అందజేస్తున్న నాయకులు

అవనిగడ్డ: పేదల బతుకులు బాగుపడేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన చేస్తున్నారని, మరోసారి గెలిపిస్తే అందరి జీవితాలు బాగుపడతాయని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు అన్నారు. ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని స్థానిక 3వ సచివాలయం పరిధిలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ బోర్డును ఎమ్మెల్యే సింహాద్రి ఆవిష్కరించారు. స్థానిక కోర్టు పక్క రహదారిలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ సీపీ జెండా దిమ్మెను ఆయన ఆవిష్కరించారు. ఎమ్మెల్యే సింహాద్రి మాట్లాడుతూ ఈ నాలుగున్నరేళ్లలో మూడో సచివాలయం పరిధిలో 39.70 కోట్లు సంక్షేమ పథకాలకు ఖర్చు చేశామని చెప్పారు. ఇటీవలే నియోజకవర్గంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా 4,600 మందికి ఉచితంగా కళ్లజోళ్లు అందించగా, 36 వేల మందికి ఉచిత వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశామని చెప్పారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరించారు. ఎంపీపీ తుంగల సుమతీదేవి, జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, సర్పంచ్ గౌరు ముచ్చు ఉమా, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, మహిళా కన్వీనర్ బీసాబత్తిన విజయలక్ష్మి, మండల కో–ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్‌బాషా పాల్గొన్నారు.

జగనన్నే మళ్లీ రావాలి..

పెడన: నిరుపేదల సంక్షేమం కోసం తపిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కొండవీటి నాగబాబు అన్నారు. మంగళవారం చోడవరం గ్రామ సచివాలయంలో సైన్‌బోర్డును స్థానిక, మండల ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. గడప గడపకు తిరుగుతూ ఆంధ్రప్రదేశ్‌కు జగనన్న ఎందుకు కావాలో వివరించి ప్రజల మద్దతు కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు గరికపాటి వెంకట రామానాయుడు, మండల సచివాలయాల సమన్వయకర్త బెజవాడ నాగబాబు, శివరామ్, రాజీవ్, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, గృహ సారథులు తదితరులు పాల్గొన్నారు.

- కె. కొత్తపాలెం(మోపిదేవి): మండల పరిధి కె. కొత్తపాలెం పంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ శ్రీనివాసరావు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధిని వివరించారు. గ్రామంలో సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం వైఎస్సార్ సీపీ నాయకులు ర్యాలీగా వెళ్లి గూడెం వద్ద ఏర్పాటు చేసిన పార్టీ జెండాను మండల పార్టీ కన్వీనర్ గరికిపాటి వెంకటేశ్వరరావు (బుల్లి) ఎగురవేశారు. గ్రామంలో ఇంటింటా తిరిగి బుక్‌లెట్ అందించి గత ప్రభుత్వం, జగనన్న ప్రభుత్వం ఇచ్చిన హామీలు–అమలును వివరించారు. రాత్రికి మండల పార్టీ నాయకులు గ్రామంలో బస చేశారు. మండల పార్టీ కన్వీనర్ మత్తి వెంకట రాజాచంద్, ఎంపీటీసీ మత్తి లత, సనకా వెంకట రాజేష్‌బాబు, మండల సచివాలయ కన్వీనర్ కోసూరు శివనాగమల్లేశ్వరావు, పీఏసీఎస్ చైర్‌పర్సన్లు, నాయకులు పాల్గొన్నారు.
- పెడన: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలన అందిస్తున్నారని మున్సిపల్ చైర్‌పర్సన్ కటకం నాగకుమారి అన్నారు. మంగళవారం సాయంత్రం పట్టణంలోని మూడో సచివాలయంలో నాలుగున్నరేళ్లలో సచివాలయం పరిధిలోని 7, 8, 9, 10 వార్డులలో సైన్ బోర్డులను వార్డు కౌన్సిలర్లతో కలిసి ఆవిష్కరించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ బి. జ్యోతి, కౌన్సిలర్లు కటకం ప్రసాద్, గరికిముక్కు చంద్రబాబు, బాబూలాల్, పట్టణ అధ్యక్షుడు మల్లి, కమిషనర్ మహేంద్ర, సచివాలయాల కన్వీనర్ మతీన్‌ఖాన్ పాల్గొన్నారు.
- బంటుమిల్లి: ఆర్తమూరు సచివాలయం వద్ద మంగళవారం పల్లెకుపోదాం కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ బొర్రా రమేష్ సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. అనంతరం వైఎస్సార్ సీపీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పార్టీ జెండాను ఆవిష్కరించి గ్రామంలో పర్యటించి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ వెలివెల చినబాబు, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ తిరుమాని శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ చిన్నారి బాబు, జెడ్పీటీసీ మలిశెట్టి వెంకటరమణ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మహేష్, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.
- గూడూరు: మండలంలోని రామరాజుపాలెంలో సంక్షేమ పథకాల బోర్డును గూడూరు ఎంపీపీ సంగా మధుసూదనరావు ఆవిష్కరించి మాట్లాడారు. సంక్షేమ సారథి జగనన్నను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. జెడ్పీటీసీ వేముల సురేష్ రంగబాబు, గూడూరు మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఫైజుల్ రహ్మాన్, ఏపీఎస్ఎఫ్‌సీ డైరెక్టర్ కారుమంచి కామేశ్వరరావు, వైస్ ఎంపీపీ నేతల కుటుంబరావు, ఎంపీటీసీ సభ్యుడు జక్కా ధర్మారాయుడు, సర్పంచి పరసా రాజులు, మండల అధ్యక్షుడు పర్ణం మహాలక్ష్మయ్యనాయుడు పాల్గొన్నారు.
- నాగాయలంక: ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నాగాయలంక ఒకటో సచివాలయం పరిధిలో మంగళవారం నిర్వహించారు. జెడ్పీటీసీ మోకా బుచ్చిబాబు అంబేడ్కర్ నగర్‌లో ఇంటింటికీ తిరిగి వైఎస్సార్ సీపీ, టీడీపీ మేనిఫెస్టోల అమలు తీరును వివరించారు. పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.
- లక్ష్మీపురం(చల్లపల్లి): లక్ష్మీపురం గ్రామ సచివాలయం–3 పరిధిలో పార్టీ పతాకాన్ని నాని, గ్రామ సచివాలయ ప్రాంగణంలో సంక్షేమ పథకాల బోర్డును సర్పంచ్ కొల్లూరి కోటేశ్వరరావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు శీరం వెంకట సత్యన్నారాయణ, పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు బొందలపాటి లక్ష్మి, జేసీఎస్ మండల కన్వీనర్ యడ్ల జగదీష్, నాయకులు పాల్గొన్నారు.

సాలెంపాలెంలో..

కోడూరు: మండలంలోని సాలెంపాలెం సచివాలయం వద్ద పల్లెకు పోదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయ పరిధిలో ప్రజలు ప్రత్యక్షంగా, పరోక్షంగా సంక్షేమ పథకాల ద్వారా రూ.46.94 కోట్ల లబ్ధి పొందారని ఎంపీడీఓ శ్రీనివాసరావు తెలిపారు. సాలెంపాలెం, వేణుగోపాలపురం గ్రామాల్లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నివర్గాల ప్రజలకు సమన్యాయం చేస్తూ పథకాలు అమలు చేస్తున్నారని ప్రజాప్రతినిధులు గ్రామస్తులకు తెలిపారు. అనంతరం వైఎస్సార్ సీపీ నేతలు ఇంటింటికి వెళ్లి పథకాలపై అవగాహన కల్పించి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా గెలిపించాలని కోరారు. రాత్రి పల్లెనిద్రలో భాగంగా నేతలు అక్కడే బస చేసి, గ్రామస్తులతో మమేకమవుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. జెడ్పీటీసీ యాదవరెడ్డి వెంకటసత్యనారాయణ, ఎంపీపీ కొండవీటి వెంకటకుమారి, పార్టీ మండల కన్వీనర్ పరిశె మాధవరావు, జిల్లా రైతు విభాగం కార్యదర్శి కొండవీటి వీరవెంకటనారాయణరావు, సచివాలయాల మండల కన్వీనర్ కడవకొల్లు శ్రీనివాసరావు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

శంభో శివ.. శంకర శివ

శైవక్షేత్రాల్లో కార్తిక పూజలు



విశ్వనాథపల్లి కాశీవిశ్వేశ్వరస్వామి



కొక్కిలిగడ్డలో శివలింగం



పెడనలో భక్తుల దీపారాధన

కోడూరు: మహాశివుడికి అత్యంత ప్రీతిపాత్రమైన కార్తిక మాసాన్ని పురస్కరించుకుని శైవక్షేత్రాల్లో మంగళవారం కార్తిక పూజలు ప్రారంభమయ్యాయి. భక్తులు శివాలయాలకు వెళ్లి స్వామివార్లకు పూజలు నిర్వహించారు. కోడూరులోని పార్వతి సమేత సోమేశ్వరస్వామి వారి ఆలయంలో లింగాకారుడికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు కనుల పండువగా నిర్వహించారు. లింగారెడ్డిపాలెంలోని బాలా త్రిపుర సుందరీ సమేత గోకర్ణేశ్వరుడికి అభిషేకాలు చేశారు. హంసలదీవి కాశీవిశ్వేశ్వరస్వామి, సాలెంపాలెం అగస్త్యేశ్వరస్వామి, మాచవరం రామేశ్వరస్వామి, వేణుగోపాలపురం అమరలింగేశ్వర స్వామి, విశ్వనాథపల్లిలో కాశీవిశ్వేశ్వరస్వామి, పిట్టల్లంక బాలనాగేశ్వర స్వామి వారి ఆలయాల్లో కార్తికమాస పూజలను భక్తిశ్రద్ధలతో జరిపారు. మహిళలు వేకువజామునే స్నానాలు ఆచరించి కార్తికమాస ఉపవాసాలను ప్రారంభించారు.

- పెడన: పెడన పట్టణంలోని గంగాపార్వతి సమేత అగస్త్యేశ్వరస్వామి దేవస్థానం, బ్రహ్మపురంలోని చౌడేశ్వరి దేవి ఆలయం, ఉరివిలో సోమేశ్వరస్వామి ఆలయం తదితర ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అగస్త్యేశ్వరస్వామి దేవస్థానంలో ఈ నెల 29న సామూహిక శాంతి కల్యాణం నిర్వహిస్తారు.
- నడకుదురు(చల్లపల్లి): ప్రాచీన శైవక్షేత్రం పృథ్వీశ్వర స్వామి దేవస్థానంలో కార్తిక మాసం పూజలు ప్రారంభమయ్యాయి. తొలి రోజు మంగళవారం స్వామివారికి పంచామృత అభిషేకాలు, రుద్రాభిషేకం నిర్వహించి విశేష అలంకరణ చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ఆవరణలోని పాటలీ వృక్షాలను దర్శించుకుని లక్ష్మీనారాయణునికి, నాగ శిలలకు పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలోని ఉపాలయాల్లో కొలువైన సరస్వతి, గణపతి, అష్టాదశ శక్తిపీఠాలు, ద్వాదశ జ్యోతిర్లింగాలను దర్శించుకున్నారు.
- కొక్కిలిగడ్డ(మోపిదేవి): కొక్కిలిగడ్డ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి వారి దేవస్థానంలో ఉదయం రుద్రాభిషేకం ఘనంగా నిర్వహించారు. సాయంత్రం ఆకాశదీపం వెలిగించి, ధ్వజ స్తంభానికి తాడుకట్టి చిన్న పాత్రలో దీపం వెలిగించి భగవంతుని నామాలు జపించారు. భక్తులందరూ ధ్వజస్తంభం చుట్టూ ఆకాశ దీపం చూచి తన్మయత్వం చెందారు. కార్తిక మాసం చివరి వరకూ భక్తులు ఆకాశ దీపాన్ని దర్శించుకుంటారని పండితులు వివరించారు.
- మచిలీపట్నంటౌన్: కార్తిక మాసం పూజలు శైవక్షేత్రాల్లో మంగళవారం ప్రారంభమయ్యాయి. రాబర్ట్‌సన్‌పేటలో పర్వతవర్ధిని, రాజరాజేశ్వరి సమేత రామలింగేశ్వరస్వామి దేవస్థానంతో పాటు బచ్చుపేట, గొడుగుపేట శివాలయాలు, భోజ్జిల్లిపేట, చింతగుంటపాలెంలోని నాగేశ్వరస్వామి ఆలయాలు, బలరామునిపేటలోని కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయం, గాంధీబొమ్మ శివాలయం, ఈడేపల్లి జోడుగుళ్లు, మాచవరం శివాలయం తదితర శివాలయాల్లో కార్తిక పూజలు నిర్వహించారు. రామలింగేశ్వరస్వామి ఆలయంలో ఉదయం ప్రత్యేక పూజలు, రాత్రికి ఆకాశదీపం వెలిగించారు.
- నాగాయలంక: స్థానిక శ్రీపాదక్షేత్రం ఘాట్ వద్ద మహిళలు కార్తిక పూజలు చేశారు. కార్తీక దీపాలను వెలిగించారు. తొలిరోజు కార్తిక శోభ వెల్లివిరిసింది.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు



చిన్నారులతో జమలపూర్ణమ్మ, మేయర్ వెంకటేశ్వరమ్మ



పెడనలో చాచా నెహ్రూ, అయ్యంకి వెంకట రమణయ్య చిత్రపటాల వద్ద నివాళి

పెడన: గ్రంథాలయాలు విజ్ఞానాన్ని అందించే భాండాగారాలని వైఎస్సార్ సీపీ యువ నాయకుడు జోగి రాజీవ్ అన్నారు. మంగళవారం పెడన శాఖ గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను రాజీవ్ స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. గ్రంథాలయాల వల్ల కలిగే ప్రయోజనాలను ఆయన వివరించారు. తొలుత చాచా నెహ్రూ, గ్రంథాలయ పితామహుడు అయ్యంకి వెంకట రమణయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పెడన శాఖ గ్రంథాలయం చైర్మన్ రౌతుల ప్రసాద్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ ఖాజా, సీనియర్ కౌన్సిలర్ కటకం ప్రసాద్, జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షుడు అయూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

- మచిలీపట్నంటౌన్: ప్రతి వ్యక్తి జీవిత మార్పులో గ్రంథాలయాలు కీలకపాత్ర పోషిస్తాయని ఉమ్మడి కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ తిప్పర మల్లి జమలపూర్ణమ్మ అన్నారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను స్థానిక జిల్లా కేంద్ర గ్రంథాలయంలో మంగళవారం రాత్రి మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మతో కలిసి ఆమె ప్రారంభించారు. జవహర్ లాల్‌నెహ్రూ, అయ్యంకి వెంకటరమణయ్యల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎంవీడీటీ నగేష్, భవిష్య, బాలాజీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పదేళ్లలోపు చిన్నారులకు విచిత్ర వేషధారణ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.
- గూడూరు: గూడూరు శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలను ఎంపీపీ సంగా మధుసూదనరావు ప్రారంభించారు. గ్రంథాలయ అధికారి వై.శ్రీనివాసరావు, సర్పంచి లింగం సులోచనారాణి పాల్గొన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ టి.జమలపూర్ణమ్మ, కార్యదర్శి ఎస్.వి.డి.టి. నగేష్‌లు గూడూరు శాఖా గ్రంథాలయాన్ని మంగళవారం తనిఖీ చేసి రిజిస్టర్లను పరిశీలించారు.
- బంటుమిల్లి: బంటుమిల్లి, ఆర్తమూరు గ్రామాల్లో గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించారు. నిర్వాహకులు దుర్గా, పుష్ప మాట్లాడారు. వ్యాస రచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు.
- అవనిగడ్డ: అవనిగడ్డలో గ్రంథాలయ వారోత్సవాలను ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు ప్రారంభించి మాట్లాడారు. ఎంపీపీ తుంగల సుమతీదేవి నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. గ్రంథాలయ అధికారి జె. ప్రభుదాస్, ఉపాధ్యాయులు, పాఠకులు పాల్గొన్నారు. ఘంటసాల గ్రంథాలయంలో సర్పంచ్ బి. వెంకటేశ్వరమ్మ ప్రారంభించారు. గ్రంథాలయ అధికారి ఎం. శరత్‌కుమార్, చిన్నారులు, పాఠకులు పాల్గొన్నారు.

సహకార వారోత్సవాలు ప్రారంభం

మాజేరు(చల్లపల్లి): కొత్తమాజేరులో మంగళవారం ఉదయం సంఘ ఆవరణలో సొసైటీ చైర్‌పర్సన్ అరజా శివశంకర్ సహకార పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ సహకార వారోత్సవాలను ప్రారంభించారు. సొసైటీ సీఈఓ ఎస్ఎస్ చక్రపాణి మాట్లాడుతూ సహకార ఉత్సవాల ప్రాధాన్యతను వివరించారు. పర్సన్లు మోతుకూరి నాగమల్లేశ్వరరావు, పల్లి కోటేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.

రేపు కులగణనపై అభిప్రాయ సేకరణ

చిలకలపూడి(మచిలీపట్నం): కులగణనపై అభిప్రాయ సేకరణ కార్యక్రమం గురువారం నిర్వహిస్తామని జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి షేక్ షాహిద్‌బాబు తెలిపారు. కులగణన సర్వేపై ఏర్పాటు చేస్తున్న అభిప్రాయ సేకరణ కలెక్టర్ పి. రాజాబాబు నేతృత్వంలో జరుగుతుందన్నారు. జిల్లాలోని పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల నాయకులు పాల్గొనాలని కోరారు.

అప్రమత్తంగా ఉండాలి

మోపిదేవి: మహిళల అక్రమ రవాణా నిరోధంపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని డీఆర్‌డీఏ డిస్ట్రిక్ట్ ప్రాజెక్టు మేనేజర్ మధు బలరామకృష్ణ, సీనియర్ ప్రాజెక్టు మేనేజర్ ప్రజ్వల అన్నారు. వెలుగు కార్యాలయం వద్ద వెలుగు ఏపీఎం శ్రీనివాస్ అధ్యక్షతన మంగళవారం డ్వాక్రా మహిళల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ పలు సూచనలు చేశారు.

IN THE COURT OF THE IX ADDL. DISTRICT JUDGE AT MACHILIPATNAM
G.W.O.P. No. : 77/2023

In the Matter of Appointment of Guardian of person and custody of the minor by name Boddu Yekshith, aged about 2 year 1 month date of birth 08-06-2021 to the Petitioner / Father.

Between :
Boddu Bhanu Praveen, S/o. B. Narasimha, R/o. NTR Colony, Nimmakuru Mandal, Krishna District.
And
Boddu Josna @ Angela Josna, D/o Angela Hari Babu, R/o D.No. 18/39, Near Vyaparamma temple, Sukarabad, Machilipatnam.

...Boddu Yekshith ... Boddu Josna @ Angela Josna, C/o Angela Hari Babu R/o 18/39, Near Vyaparamma Temple, Sukarabad, Machilipatnam ... Boddu Bhanu Praveen ... Proper welfare and custody of minor boy by Name Boddu Yekshith ...